జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 6, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

## బోయిన్‌పల్లిలో హవాలా డబ్బు కలకలం

కారు సీటు కింద దాచిన బాక్స్‌లో నాలుగు కోట్ల ఐదు లక్షలు స్వాధీనం



వివరాలు6లో..

## ఎన్వోసీలు లేకుండా కోట్ల రూపాయల విలువ చేసే
# భూమి విక్రయం



-మహేశ్వరం రెవెన్యూ సర్వేనెంబర్ 461లో ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూమి

- ప్రభుత్వ భూమి అక్రమాలకు గురవుతున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు

- రైతులను మోసం చేసి తక్కువ ధరకే కోట్ల రూపాయల భూమిని విక్రయం చేసిన మహేశ్వరం బిఆర్ఎస్ నాయకులు- మహేశ్వరంలో 19 ఎకరాల ల్యాండ్ ఆక్రమణ - మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

- పూర్తి విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం మహేశ్వరం ఎమ్మార్వో

వివరాలు4లో..

## సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

-కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

-నర్కుడ, చౌదరిగూడలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎన్నికల ప్రచారం, రోడ్ షో



## బాలానగర్ పోలీసుల ముమ్మర తనిఖీలు

- రూ. లక్షకు పైగా చలాన్లు వసూలు....

19 వాహనాలు సీజ్

- నూతన సంవత్సర వేడుకలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే నాకాబంది

- బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, సీఐ నర్సింహా రాజు

వివరాలు 3లో..



## 'మై నహి తో కౌన్ బి' ప్రచారంతో రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్




వివరాలు5లో..

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




వివరాలు4లో..

## కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరైన నిధులను కూడా విడుదల చేయడం లేదు

**- ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరైన నిధులను కూడా విడుదల చేయడం లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల కెపిహెచ్బి డివిజన్ గోపాల్ నగర్ లో రూ. 80 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది ఏళ్ళ కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నియోజకవర్గంలోని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని, ఎక్కడికి అక్కడ బీటీ రోడ్లు సిసి రోడ్లు, ఓపెన్ జిమ్ము, పార్కులు, ఇండోర్ స్టేడియంలు, అండర్పాస్ బ్రిడ్జిలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని గుర్తు చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 80% పనులు పూర్తయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరైన పనులు కూడా పెండింగ్లో పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోలిస్ జెపి 975 ను ఆవిష్కరించింది:

**- అధునాతన జెపి టెక్ ఇంజిన్ 15 ఎఫ్ం5 ఆర్ ట్రాన్స్మిషన్‌తో భారతదేశపు మొట్టమొదటి నూతన తరం ట్రాక్టర్ ప్లాట్‌ఫామ్**




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):** ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ యొక్క ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ మరియు భారతదేశంలో నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ అయిన సోలిస్, నేడు సరికొత్త సోలిస్ జెపి 975 ను ప్రారంభించడంతో భారతీయ వ్యవసాయ సాంకేతికతలో ఒక ప్రధాన ముందడుగును ప్రకటించింది. పూర్తిగా కొత్త టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌పై అభివృద్ధి చేయబడినజెపి 975, ప్రగతిశీల భారతీయరైతుల కోసం అధిక-పనితీరు, తెలివైన,అప్లికేషన్-రెడీ ట్రాక్టర్ల కొత్త శకానికి నాంది పలికింది. భారతదేశంలోని 'విక్షిత్ కిసాన్'ను శక్తివంతం చేయడానికి నిర్మించబడిన సోలిస్ జెపి 975 సాటిలేని కార్యాచరణ సౌకర్యం కోసం పురోగతి సాంకేతికతలను అనుసంధానిస్తుంది,విభిన్న వ్యవసాయ అనువర్తనాల్లో అధిక ఉత్పాదకతను పెంచేలా కేటగిరీ-ప్రముఖ లక్షణాలునిర్ధారిస్తాయి. భారతీయ వ్యవసాయ క్షేత్రాలకు కొత్త పనితీరు ప్రమాణం కొత్త సోలిస్ జె పి 975 యొక్క గుండె వద్ద అధునాతన జె పి టెక్ 4-సిలిండర్ ఇంజిన్ ఉంది,ఇది హెవీ-డ్యూటీ ఆపరేషన్లలో అప్రయత్నంగా పనితీరు కోసం 205 ఎన్.ఎం వద్ద గరిష్టంగా 10% అధిక టార్క్‌ను అందిస్తుంది. ఈ శక్తివంతమైన,ఇంధన సామర్థ్యం గల ఇంజిన్ ఈ విభాగంలో భారతదేశంలోని మొట్టమొదటి 15 ఎఫ్ ం 5 ఆర్ ఎపిసైక్లిక్ ట్రాన్స్‌మిషన్‌తో జత చేయబడింది, సున్నితమైన నిర్వహణ కోసం సైడ్-షిఫ్ట్ గేర్‌లతో పాటు,ప్రతి ప్రధాన అనువర్తనానికి అనువైన కనీసం 5 సరైన పని వేగాన్ని కలిగి ఉంటుంది. సోలిస్ జె పి 975 ట్రాక్టర్ యొక్క స్మార్ట్ షటిల్ సిస్టమ్ త్వరిత,కుదుపు-రహిత దిశాత్మక మార్పులను నిర్ధారిస్తుంది,ఇది ఫీల్డ్ మరియు లోడర్ పనిలో ఆపరేటర్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. బలమైన నిచ్చెన-రకం చట్రం స్థిరత్వం,తక్కువ కంపనం,తక్కువ శబ్దాన్ని నిర్ధారిస్తుంది,ఇది ఎక్కువ పని గంటలకు కీలకం. ఈ మైలురాయి ఆవిష్కరణపై ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ...అధునాతన సోలిస్ జెపి 975 ఆవిష్కరణ భారతీయ రైతులకు తదుపరి తరం ట్రాక్టర్ సాంకేతికతలను అందించాలనే మా లక్ష్యంలో ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తుంది. జెపి 975 అనేది మా పూర్తిగా కొత్త జెపి సిరీస్‌లో మొదటి మోడల్,ఇది ప్రగతిశీల భారతీయ రైతు యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలతో తెలివైన ఇంజనీరింగ్‌ను అనుసంధానించే భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్లాట్‌ఫామ్‌పై రూపొందించబడింది.

# ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు

**- గోపాల్ నగర్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తాం**
**- రూ. 80 లక్షల భయంతో బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి పనులు నిర్మాణాత్మకంగా నాణ్యతతో దీర్ఘకాలం మన్నికతో ఉండేలా ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అధికారులకు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో రూ. 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులను ఆయన శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరకొరగా చేపడుతున్న ఈ పనులు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ నిధులు తక్కువైతే అవసరమైన పక్షంలో తాము ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేస్తామని నాణ్యత లోపంతో గాని అరకొరగా కానీ పనులు చేపట్టవద్దని రమేష్ గారు అధికారులకు సూచించారు. రోడ్డు వెడల్పు తో పాటు, రోడ్డుకి ఇరువైపులా ఫుట్ పాత్ నిర్మాణం ఉండేలా చర్యలు చేపట్టమని అధికారులకు ఆదేశాలు చేశారు. గోపాల్ నగర్లో లోకల్ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఇప్పటికే డ్రైనేజీ సమస్యలు పరిష్కారం, దోమల మందు పిచికారి, వీధిలైట్ల ఏర్పాటు, రోడ్ల పరిశుభ్రత విషయంలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చర్యలు చేపట్టాం అని తెలిపారు. గోపాల్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మరెన్నో నిధులు తీసుకొచ్చి మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని, కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, యువ నాయకులు శివ చౌదరి, మాజీ ఏఎంసీ చైర్మన్ రామకృష్ణ, బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ సంధ్య, సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, ఫణీంద్ర, అరవింద్ రెడ్డి, పొడుగు అప్పారావు, రజిత, శివరాం, రాజు ముదిరాజ్, ప్రతాప్ రెడ్డి, వరుణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాల స్వరం దేవుడిచ్చిన వరం

**కళ పత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన పి ఎస్ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట ప్రతి వేదిక ప్రతి గుడిలో ఘంటసాల పాటలు మారుమ్రోగుతూనే వుంటాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఘంటసాల స్వరం దేవుడిచ్చిన వరం, ఘంటసాల పాటలు అజరామరం అని ఆయన కొనియాడారు. శుక్రవారం సీనియర్ పాత్రికేయులు బి. వెంకటేశ్వర్లు తల్లి బి. కృష్ణమ్మ స్మృత్యర్థం, ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలను కూకట్ పల్లి ప్రెకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కళ పత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఘంటసాల పాటలు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని, అలసిన మనసును సేద తీరుస్తాయని అన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన పాత్రికేయ శిరోమణి వెంకటేశ్వర్లు అని, ఆయన గాయకుడుగా కూడా గుర్తింపు పొందడం అభినందనీయం అన్నారు. సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవివర్మ మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎన్నిసార్లు విన్నా తనివి తీరదని, ఘంటసాల పాడిన పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఘంటసాల అమర గాయకుడు అని, ఇన్నేళ్లు అయినా ఘంటసాల స్వరాన్ని మించిన స్వరం మరొకటి రాలేదన్నారు. తెలంగాణలో మూడు దశాబ్దాల పాత్రికేయుడిగా తనదైన గుర్తింపు పొంది మంచికి మారుపేరుగా నిలిచిన జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు సేవలను గుర్తించి కళ పత్రిక ప్రత్యేక సంచిక విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జర్నలిజం, గానం రెండూ ప్రాణం అన్నారు. ఘంటసాల, బాలూ పాటలు ఇష్టమని, అందుకే ప్రత్యేక సమయం కేటాయించి సంగీత విభావరి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎసిపి కదారు వెంకటరెడ్డి, ఎసిపి వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం నేత తేళ్ల హరికృష్ణ, తదితరులు పాల్గొని ఘంటసాలకు, బి.కృష్ణమ్మ కు నివాళులు అర్పించారు. జర్నలిస్ట్ వెంకటేశ్వర్లును అభినందించారు. ప్రెకాస నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గాయకులు రవివర్మ, బి. వెంకటేశ్వర్లు, లాలయ్య, పి.శ్రీనివాసరావు, రాధికాశర్మ తదితర 20 మంది గాయకులతో ఎనిమిది గంటల పాటు జరిగిన ఘంటసాల పాటల విభావరి అలరించింది.

# విద్యార్థినీలకు షి టీం అవగాహన సదస్సు

**- పాల్గొన్న చేవెళ్ల షీ టీం ఇన్చార్జి శ్యాంసుందర్**





**చేవెళ్ల డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):** మహిళ రక్షణకు భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నయని చేవెళ్ల షీ టీం ఇన్చార్జి శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో షీ టీమ్స్ సేవల గురించి ఫోక్సో చట్టం నిర్భయ యాక్ట్ సైబర్ నేరాలపై మానవ అక్రమ రవాణా గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల షీ టీం ఇన్చార్జి శ్యాంసుందర్ రావు పాల్గొని మాట్లాడుతూ.. అమ్మాయిలు తమ వ్యక్తిగత వివరాలు ఎక్కడ కూడా షేర్ చేయవద్దన్నారు. మహిళలు సోషల్ మీడియా ఓటిపి ప్యాడ్స్ ఆన్లైన్ గేమ్స్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. మహిళలు ఒంటరి ఫొటోస్ ఇతర ఫొటోస్ ఎవరికి కూడా అప్లోడ్ చేయరాదన్నారు. చిన్నపిల్లలకి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహనను షీ టీం బృందం కల్పించారు. ఏదైనా ఎమర్జెన్సీలో 100 112కి సైబర్ నేరాల గురించి 1930 కి బాల్య వివాహాలు చిన్న పిల్లలకి ఏదైనా ఇబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి ఈ వ్ టీజింగ్ చేస్తే సైబరాబాద్ వాట్సాప్ నెంబర్ 8712663061 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు మంచి అలవాట్లు కలిగి ఉండాలని, గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు మల్లేష్ జ్యోతి రేష్మ వైద్యనాథ్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఇన్చార్జి పద్మరాగవల్లి ఉపాధ్యాయులు బిఈడి ట్రేని టీచర్లు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీసుల ముమ్మర తనిఖీలు

**-రూ. లక్షకు పైగా చలాన్లు వసూలు....19 వాహనాలు సీజ్**

**-నూతన సంవత్సర వేడుకలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే నాకాబంది**

**-బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, సీఐ నర్సింహారాజు**





**బాలానగర్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** రానున్న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు బాలానగర్ డివిజన్ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్, నాకా బంధీ నిర్వహించారు. గురువారం రాత్రి బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్ పర్యవేక్షణలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్, రాజు కాలనీ దుర్గామాత గుడి ప్రాంతాలలో రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు నాకాబందీ చేపట్టారు.

**ముమ్మర తనిఖీలు... పెద్ద సంఖ్యలో పోలీసులు:**

ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో ఏకంగా 60 మందికి పైగా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను విస్తృతంగా తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించడంతో పాటు కొన్ని వాహనాలను సీజ్ చేశారు.

**రూ. 1,04,095/- చలాన్లు వసూలు:**

ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ పోలీసులు మొత్తం 643 వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో 79 వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్ల రూపంలో రూ. 1,04,095/- వసూలు చేసినట్లు సీఐ నరసింహా రాజు తెలిపారు. తనిఖీ చేసిన వాహనాల్లో 90 కార్లు, 39 ఆటోలు, 514 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. అంతేకాక, సరైన పత్రాలు లేని 19 వాహనాలను జప్తు చేసినట్లు సీఐ వెల్లడించారు.

**భవిష్యత్తులోనూ కొనసాగుతాయి:**

అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. వాహనదారులు విధిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వాహన యాజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# నేడు విశ్రాంత హైకోర్టు న్యాయ మూర్తులకు సన్మానం



**హైదరాబాద్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ ముగింపుత్సవాలను పురస్కరించుకొని శనివారం ఉదయం 10 గంటలకు అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి, జస్టిస్ వామన్ రావు, జస్టిస్ ఎం.ఎస్.కే. జైస్వాల్, జస్టిస్ బి.చంద్రకుమార్, జస్టిస్ జి.శ్యాంప్రసాద్, జస్టిస్ సి.వై.సోమయాజులను శాలువా, జ్ఞాపిక, పూల%ఎ%మాలలతో ఘనంగా సన్మానిస్తున్నట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరితో పాటు పలు హైకోర్టు న్యాయవాదులకు, సంఘ సేవలకు కూడా సన్మానిస్తారని తెలిపారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ లోకాయుక్త జస్టిస్ న్యాయమూర్తి ఏ.రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని, ప్రత్యేక అతిథులుగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

**- వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉషా**

**- ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువులు విత్తనాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి**





**చేవెళ్ల డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):** రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఫర్టిలైజర్ దుకాణదారులకు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉషా సూచించారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని ఎరువులు విత్తన పురుగుమందుల షాపులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణ యజమానులకు ఎరువులు మరియు విత్తన పురుగు మందులకు సంబంధించినటువంటి బిల్లులు ఇన్వైస్లు స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేసి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాలను, అన్నిరకాల ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు కచ్చితంగా బిల్లులను (రశీదులను) అందివ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించిన, ఎక్కువ ధరకు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించారు. అనంతరం పంటపొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



**-కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- నర్కుడ, చౌదరిగూడలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎన్నికల ప్రచారం, రోడ్ షో**

**రాజేంద్రనగర్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కోరారు. సర్పంచ్ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ, చౌదరి గూడలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గడ్డం శేఖర్ యాదవ్,మల్లులం లక్ష్మి లింగం లకు మద్దతుగా శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటీ తన్వీరాజ్ లతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పడ్డాక గ్రామాల అభివృద్ధి కొరకు పెద్దపీట వేశారన్నారు. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారని ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ పథకాలను తీసుకువచ్చి పేదవారికి నేరుగా అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పకడ్బందీగా కృషి చేశారన్నారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఇతర పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అభివృద్ధి చేసే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ గుప్త, నీరటి రాజు ముదిరాజ్, జల్లపల్లి నరేందర్, సంజయ్ యాదవ్, జహంగీర్ ఖాన్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, మహేందర్ ముదిరాజ్, శివాజీ, శేఖర్, మహేష్, మెరుగు సురేష్, దేవేందర్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# అయ్యప్పస్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**-మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలార్దేవుపల్లిలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)** అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ మైలార్దేవుపల్లి ఓల్డ్ విలేజ్లో యాదగిరి గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ గురు స్వామి అయ్యప్ప మహా పడి పూజ మరియు అన్న ప్రసాదం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, అయ్యప్ప స్వామి వేద మంత్రోచరణలతో స్వామి వారి నామ సమరణతో అంగరంగ వైభవంగా మహా పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్పస్వామి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, గురుస్వాములు యాదగిరి గురుస్వామి, రాజు గురుస్వామి, గురు స్వామి గణేశ్ ముదిరాజ్, శ్రవణ్ స్వామి, లాలూ స్వామి, వెంకట్ స్వామి, రావుల భాస్కర్, బబ్లూ, మణికంఠ స్వామి, వెంకట్, ఎన్ను శంకర్ రెడ్డి, అభిలాష్, ప్రణయ్, లడ్డు, రాకేష్, విశాల్, డివిజన్ పరిధిలోని సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణశాఖ భూముల్లోని అక్రమ నిర్మాణాల కూల్చివేత

**రక్షణశాఖ భూముల్లో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న బోర్డు అధికారులు**



**బోయినపల్లి,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రక్షణశాఖకు చెందిన భూములపై వెలసిన అక్రమ నిర్మాణాలను బోర్డు అధికారులు శుక్రవారం కూల్చివేశారు. రక్షణశాఖ బంగ్లా బీ%–%3 క్యాటగిరీలోని పలువురు బంగ్లాలు ప్రస్తుతం కోర్టు వివాదాల్లో ఉన్నాయి. వాటిలో ఒకటైన బంగ్లా నం. 207/ఏ ను సురేందర్ భాటియా లీజుకు తీసుకొని, గత 30 సంవత్సరాలుగా అక్కడ అక్రమ నిర్మాణాలు చేసి, వాటిని లక్షల రూపాయలకు ఇతరులకు అద్దెకిచ్చినట్లు అధికారులు గుర్తించారు. రక్షణశాఖ నిబంధనల ప్రకారం ఆస్తిని వ్యాపారాల కోసం ఉపయోగించడం, నిర్మాణాలు చేపట్టడం, ఇతరులకు అద్దెకు ఇవ్వడం నిషేధం. అయితే భాటియా ఫర్నిచర్, గార్డెన్ పక్కన అక్రమ నిర్మాణాలు చేసి, వ్యాపారాల కోసం అనుమతులు లేకుండానే వేరేవారికి అద్దెకు ఇచ్చి నడుపుతున్నారని అధికారులు తెలిపారు. ఈ విషయంపై గతంలో పలుమార్లు బోర్డు నోటీసులు జారీ చేసినప్పటికీ, సంబంధిత వ్యక్తులు కోర్టును ఆశ్రయిస్తూ ఆలస్యం చేశారు. అయినప్పటికీ అక్రమ వినియోగాన్ని ఆపకపోవడంతో, బోర్డు ఖాళీ చేయాలని ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కంటోన్మెంట్ సీఈఓ అరవింద్ ద్వివేది ఆదేశాలపై బోర్డు అధికారులు శుక్రవారం కూల్చివేత చర్యలు చేపట్టారు. భవనం లోపల ఉన్న సామగ్రి, కార్లను తొలగించి, పూర్తిస్థాయిలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశామని బోర్డు అధికారి దేవేంద్ర తెలిపారు. కూల్చివేత కార్యక్రమంలో బోర్డు అధికారులు ఫణి కుమార్, ఉమాశంకర్, లా విభాగం సిబ్బందితో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

**-పెద్ద తుప్పర మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య**

**-బిజెపి సర్పంచ్ అభ్యర్థి చిటికెల పద్మకు మద్దతుగా ఎన్నికల ప్రచారం**





**రాజేంద్రనగర్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)** బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్ద తుప్పర తాజా మాజీ సర్పంచ్ చిటికల వెంకటయ్య పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిటికెల పద్మ వెంకటయ్యకు మద్దతుగా శుక్రవారం శివాలయంలో పూజలు నిర్వహించి, ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను తాజా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరాలుగా గ్రామంలో బిజెపి బలపరిచిన అభ్యర్థి సర్పంచిగా గెలుపొందడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గత పది సంవత్సరాలు గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పెద్ద తుప్పర గ్రామంలో ప్రతి ఒక్కరి మద్దతు బిజెపి బలపరిచిన అభ్యర్థికే ఉందన్నారు. మరోసారి బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిటికెల పద్మ వెంకటయ్యకు ఎన్నికల అధికారులు కేటాయించిన బ్యాట్ గుర్తుపై ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

**-ప్రభుత్వ కళాశాలలో సిద్దు రెడ్డి మౌలిక వసతులు కల్పించడం హర్షణయం**

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**-సామాజిక వేత్త సిద్దు రెడ్డి ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్, బాస్కెట్‌బాల్, టాయిలెట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**






**రాజేంద్రనగర్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని మంచిగా చదువుతూ ముందుకు సాగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శంషాబాద్ కు చెందిన సామాజిక వేత్త సిద్దు రెడ్డి ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్, బాస్కెట్‌బాల్, టాయిలెట్స్ ను శుక్రవారం శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి, ఎన్నారై ఇష్తకార్ షరీఫ్ లతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది వ్యాపారస్తులు వ్యాపారం చేస్తూ డబ్బులు సంపాదిస్తారు కానీ ప్రజలకు, ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలకు సేవ చేయాలని ముందుకు వచ్చిన సిద్దు రెడ్డి మనస్తత్వం ఎంతో గొప్పది అన్నారు. 35 లక్షలు ఖర్చుపెట్టి ప్రభుత్వ కళాశాలలో టాయిలెట్స్, బాస్కెట్‌బాల్ కోర్టు, వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం గొప్ప పరిణామం అన్నారు. సిద్ది రెడ్డి ఈ కళాశాలతోనే కాకుండా పాలమాకుల సిబ్బంది ప్రభుత్వ పాఠశాలను కూడా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తన వంతు సహాయకంగా వికలాంగులకు ట్రై సైకిల్ ఇవ్వడం, పేదవారికి సాయం చేయడం చూస్తుంటే సిద్దు రెడ్డిని ఎంత అభినందించిన తక్కువే అన్నారు. ప్రభుత్వం తరపున కూడా శంషాబాద్ ను ఎంతో అభివృద్ధి చేస్తున్నామని ఆభివృద్ధిలో దాతలు కూడా భాగస్వాములు కావడం ఎంతో సంతోషం అన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇప్పుడు ఉన్న ప్రతి ఒక్క నాయకులు వ్యాపారస్తులు ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదివిన వారే అన్నారు. ప్రభుత్వం కూడా ప్రభుత్వ కళాశాలలు పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేస్తుందన్నారు. బస్టాండ్ నుండి ప్రభుత్వ కళాశాల వరకు మినీ ఆర్టిసి బస్సులు కూడా అతి త్వరలో నడిపే విధంగా ఆర్టీసీ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్, నాయకులు గణేష్ గుప్తా, జాంగిర్ ఖాన్, అజయ్, సంజయ్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, చేవెళ్ల ప్రసాద్, మహేందర్ రెడ్డి, అంజద్, తాజ్ బాబా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి

**శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్**

**విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసిన ఆదిభట్ల ఎస్సై సైదులు**



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లోనూ రాణించాలని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో డాక్టర్ బి. ఎస్. రావు మెమోరియల్ వార్షిక క్రీడా పోటీల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు శ్రీ చైతన్య పాఠశాల ప్రినిన్సపాల్ శమంతకమణి తెలిపారు. 2025–2026 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పోర్ట్స్ మీట్ ఎండింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ సైదులుతో కలిసి వారి చేతుల మీదుగా క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు చదువు ఎంత ముఖ్యమో క్రీడల్లోనూ వాళ్ళు ప్రావీణ్యం పొందడం అంతే ముఖ్యమన్నారు. క్రీడలు శరీరానికి మంచి వ్యాయామాన్ని అందించడంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. అనంతరం ఆదిభట్ల ఎస్సై సైదులు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటాలన్న సంకల్పంతో ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఒకవైపు విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యానికి ఆయన ధ న్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్, శ్రీ చైత న్య పాఠశాల తుర్కయంజాల్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి శమంతకమణి, డీన్ నవ్య, జోనల్ పె ట్ అ–యోధ్య, పెట్ అద్భుత కుమార్, ఏవో శేఖర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓయూకు సీఎం రాకను స్వాగతిస్తూ ఓయూ జేఏసీ మహా ర్యాలీ




**హైదరాబాద్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** గత ప్రభుత్వాలు ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధిలో నిర్లక్షానికి గురిచేసిన కారణంగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి యూనివర్సిటీ అభివృద్ధికై రూ.1000 కోట్లు ప్రకటించి ఈనెల 7న ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ)కు రావడాన్ని ఓయూ రెగ్యులర్, కాంట్రాక్ట్ భోదన, భోదనేతర, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, టైం స్కేల్ ఉద్యోగులు, పార్ట్ టైం టీచర్లు సాధరంగా ఆహ్వానిస్తూ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ నుండి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగుల జేఏసీలోని 10 సంఘాల ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి 01-09-2004 ముందు నియమించబడిన అధ్యాపకులకు ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలన్నారు. 01-09-2004 తరువాత నియమించబడిన ఉద్యోగులకి కాంట్రిబ్యూటరీ పెన్షన్(సీపీఎస్) అమలు చేయాలన్నారు. యూజీసీ నిబంధనలు, జి.వో.ఎం.ఎస్ నెం.15లను ఉల్లంఘిస్తూ, కేవలం ఇంటర్వ్యూల ఆధారంగా 47 మంది అర్హతగల ఉపాధ్యాయులకు సీఏఎస్ ప్రమోషన్లను తిరస్కరించబడిన వారికి సమీక్షించి తిరిగి ప్రమోషన్లను ఇవ్వాలని, బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. అకడమిక్స్, అడ్మినిస్ట్రేషన్లో గణనీయమైన కృషి చేసిన కాంట్రాక్టు ఉపాధ్యాయులు చాలా కాలంగా పనిచేస్తున్నారని, కాబట్టి, తెలంగాణ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి మరియు పునరుజ్జీవింపజేయడానికి కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ తక్షణమే జరగాలన్నారు. క్రమబద్ధీకరణ చేసే వం-కు గత ఏప్రిల్ లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ అధ్యాపకులకు సమానమైన పోస్టులను పక్కనపెట్టి వారందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తూ యూజీసీ పే స్కేలు అమలు చేస్తూ మిగిలిన ఖాళీలకు నియామకాలు చేపట్టవచ్చన్నారు. పార్ట్-టైమ్ ఉపాధ్యాయులను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టా అప్గ్రేడ్ చేయాలన్నారు. కాంట్రాక్ట్, టైమ్-స్కేల్ నాన్ టీచింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని అన్నారు. క్రమబద్ధీకరణ చేసే వరకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. టైమ్-స్కేల్ కు, కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ సిబ్బందికి 60 శాతం ఈపీఎఫ్ ని వెంటనే చెల్లించాలని అన్నారు. అవుట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు కూడా ఇవ్వండి లేదని అన్నారు. కావున వారికి రెగ్యులర్ ఉద్యోగులతో సమానమైన వేతనాన్ని అమలు చేయాలని అన్నారు. యూనివర్శిటీ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను అందించడం అనేది వారికి, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సంరక్షణ సకాలంలో అందేలా చూడటం చాలా కీలకం అన్నారు. కావున వీళ్ళందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని అధ్యాపక, ఉద్యోగులందరికీ న్యాయమైన ప్రయోజనాలను కాపాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి తక్షణమే జోక్యం చేసుకుని, పరిష్కరించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ టీచింగ్, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు ప్రొ.బి.మనోహర్, ప్రొ.సురేందర్ రెడ్డి, డా.ఎ.పరుశరామ్, డా.ఎస్.విజేందర్ రెడ్డి, డా.కుమార్, ఖాదర్ ఖాన్, నాగరాజు, పవన్ కుమార్, డా.సోమేశ్ బొమకుర్తి, వి.విఠల్ గౌడ్, రాజేశ్, ఎస్.ఎల్.పద్మ, ప్రదీప్, డా.ధర్మాతేజ, మల్లేశ్, డా.రామకృష్ణ, వి.వెంకటేష్, అక్బర్ భాగ్, డా.జానకి రెడ్డి, పి.వెంకటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఎల్బీనగర్ జోన్ లో కలుపుతూ జీవో జారీ చేయాలి

**బిజెపి ఆందోళనతోనే తిరిగి ఎల్బీనగర్ జోన్ లో విలీనం**

**జీవో జారీ చేసేంతవరకు బిజెపి పోరాటం ఆగదు**

**తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు**

**ఎలిమినేటి నరసింహారెడ్డి ఆగ్రహం**



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి అధ్యక్షతన శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేసేందుకు జీవో జారీ చేయడం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఈ క్రమంలో జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ కు ఆనుకుని ఉన్న తుర్కయంజాల్ మున్సిపాలిటీ చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తూ గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం భారీగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడంతో తలోగ్గిన రాష్ట్ర ప్రభుత్వం తుర్కయంజాల్ మున్సిపాలిటీని తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఎల్బీనగర్ జోన్ లో తిరిగి విలీనం చేయడం బిజెపి పార్టీ ఆందోళన ఫలితమేనన్నారు. ఎలాంటి శాస్త్రీయ పద్ధతి లేకుండా అధికారులు హడావుడిగా దూకుడు ప్రదర్శించి ఎలాంటి జీవో జారీ చేయకుండా రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గి చార్మినార్ జోన్లో విలీనం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండించామన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ చార్మినార్ జోన్లో కలుపుతూ ఎలాగైతే జీవో జారీ చేశారో ఇప్పుడు ఎల్బీనగర్ జోన్ లో కలుపుతూ అలాగే జీవో జారీ చేయాలని, అంతవరకు తమ పోరాటం ఆగదని నరసింహారెడ్డి మండిపడ్డారు. గతంలో చార్మినార్ జోన్ లో కలపడం వెనుక ఏదో రాజకీయ కుట్ర దాగి ఉందని అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చి గళ్ళ రమేష్, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, కొంద్రు పురుషోత్తం, తూళ్ళ నరసింహ గౌడ్, కందాల బలదేవరెడ్డి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు గుండా కృష్ణ, ఆరని నాగరాజు, ప్రధాన కార్యదర్శులు కొలను రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్ లో ఘనంగా అయ్యప్ప పూజ



**మొయినాబాద్: డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి)**హిమాయత్ నగర్ అయ్యప్పస్వామి నామస్మరణ మార్మోగింది. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ శుక్రవారం అయ్యప్పస్వామి మహాపడి పూజ అంగరంగవైభవంగా జరిగింది. హిమాయత్ నగర్ వార్డుకు చెందిన ముదిగొండ ప్రేమ్ యాదవ్(కత్తిస్వామి) శుక్రవారం ఏర్పాటు చేసి అయ్యప్ప స్వామి పూజ ఎంతో భక్తిశ్రద్దలతో జరిగింది. తాండూరు ప్రాంతానికి చెందిన వినోద్ శర్మ గురుస్వామి కరకములచే ఎంతో భక్తి శ్రద్దలతో జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి విగ్రహానికి పూలు పండ్లతో అభిషేకం నిర్వహించారు. అనంతరం 18 మెట్లపై కర్పూర హారతిని వెలిగించారు. పూజ కార్యక్రమంలో చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రదాన అర్చకులు సీఎస్. రంగరాజన్ పాల్గోని మాట్లాడుతూ కార్తీకమాసంలో వేసే అయ్యప్ప మాల, దీక్ష ఎంతో కఠినమైందని ఈ దీక్షలో కులమతాలకు తావు లేదని చెప్పారు. అందరినీ ఐక్యంగా ఉంచేందుకు ఈ దీక్ష ఎంతో దోహదపడుతుందని తెలిపారు. గతంలో శబరిమలకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు కారణంగా పోరాటానికి తన తండ్రి సౌందరరాజన్ సిద్ధమయ్యారని రంగరాజన్ గుర్తుచేశారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీ మంత్రులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నేత, మహేశ్వరం నియోజకవర్గం నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు, మొయినాబాద్ మాజీ ఎంపీపీ అనితా శ్రీహరి యాదవ్ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిగొండ రవియాదవ్, మంజుల, స్వప్న, సన్నిదానం గురుస్వామి మురళి, స్వాములు మహేందర్ యాదవ్, రవిశాస్త్రీ, బీసా శ్రీనివాస్, రాఘవేందర్, శ్రీశైలం, వెంకటేష్ గౌడ్, వివిద ప్రాంతాల నుంచి అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దాసరి శ్రీనివాస్ రావు, మైనేని ప్రసన్నల జ్ఞాపకార్ధంగా నేడు 25 ప్రత్యేక సేవా కార్యక్రమం

**- ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**- మైత్రి కన్స్ట్రక్షన్స్ ఏండి, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాహుల్ ప్రదీప్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :**నేడు భాగ్యనగర్ కాలనీ లోని ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద జరగనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మైత్రి కన్స్ట్రక్షన్స్ ఏండి, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాహుల్ ప్రదీప్ ఓ ప్రకటనలో తెలిపారు. దాసరి శ్రీనివాస్ రావు, మైనేని ప్రసన్న ల జ్ఞాపకార్ధంగా ప్రతి శనివారం అన్నదాన సమారాధన కార్యక్రవాన్ని నిర్వహిస్తున్నామని, నేటితో 25వ శనివారంగా ప్రత్యేక సేవ కార్యక్రమాన్ని నిర్వహించాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ప్రజల కంటి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్లోబల్ ఐ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహిస్తున్నామని రాహుల్ ప్రదీప్ తెలిపారు. ఈ శిబిరంలో సమగ్ర కంటి పరీక్షలు, దృష్టి శక్తి తనిఖీ, గ్లాకోమా, కంటిచూపు తగ్గుదల వంటి సమస్యల గుర్తింపు, ప్రాథమిక చికిత్సలు, అలాగే అవసరమైతే తదుపరి వైద్య సూచనలు, తక్కువ దృష్టి ఉన్నవారికి ప్రత్యేక కౌన్సిలింగ్ వంటి సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడతాయని అన్నారు. ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి ఆరోగ్యం అత్యంత ముఖ్యమని భావిస్తూ, మా సేవా ప్రయాణంలో ఈ శిబిరం మరో ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని, సమీప ప్రాంత ప్రజలు, వయోజనులు, మహిళలు, యువతుఅవసరం ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రయోజనం పొందాలని రాహుల్ ప్రదీప్ మనస్ఫూర్తిగా కోరారు.

# 'మై నహి తో కౌన్ బి' ప్రచారంతో రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్




**ఖైరతాబాద్, డిసెంబర్5(ప్రజాజ్యోతి) :** రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తన కొత్త ప్రచారాన్ని 'మై నహి తో కౌన్ బి' ప్రారంభించినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రచారం ధైర్యం, స్వీయ నిర్మిత మరియు క్షమించరాని వాస్తవం యొక్క అర్ధాన్ని తిరిగి వ్రాసే కొత్త తరాన్ని సమర్థిస్తుంది. "ప్రజలు ఏమనుకుంటారు" నుండి "నేను ఏమనుకుంటాను" అనే మార్పును ప్రతిబింబిస్తుంది. శ్రుష్టి తవాడే యొక్క అదే పేరుతో ఉత్సాహభరితమైన గీతం ద్వారా ఈ ప్రచారం, క్రికెట్ స్టార్ స్మృతి మంధాన, యూత్ ఐకాన్ రణ్విజయ్ సింఘా, గేమింగ్ దృగ్విషయం నమన్ "మోర్టల్" మాథుర్ మరియు శ్రుష్టి వంటి ప్రముఖులను కలిగి ఉందని తెలిపారు. డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్ మరియు మార్కెటింగ్ పోర్ట్‌ఫోలియో హెడ్ వరుణ్ కూరిచ్, నమన్ మాథుర్, అకా "మోర్టల్", రాపర్ మరియు పాటల రచయిత్రి సృష్టి తవాడే, ఆశిష్ ఖజాంచి సిసిఓ, ఎనార్మస్ ఈ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడారు.

# శ్రీ కాళి దుర్గా దేవి ఆలయంలో నిర్వహించిన పడి పూజ కార్యక్రమం



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):**అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా ఎం.ఈ.ఎస్. క్వార్టర్స్, బాలంరాయిలోని శ్రీ కాళి దుర్గా దేవి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప స్వామి పడి పూజను ఉమా మహేశ్ కన్యా స్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో కవడిగుడ భజన మండలి స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలతో ఆలయ పరిసరాలను మారుమోగించారు. స్థానిక ఎం.ఈ.ఎస్. సభ్యులు కూడా పాల్గొని, అనంతరం భక్తులందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# బోయిన్ పల్లి లో హవాలా డబ్బు కలకలం

### కారు సీటు కింద దాచిన బాక్స్‌లో నాలుగు కోట్లు ఐదు లక్షలు స్వాధీనం



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** యాభై లక్షలు ఇస్తే మరింతగా పది లక్షలు ఆన్‌లైన్ ద్వారా అందిస్తానంటూ వ్యాపారిని మోసగించిన గ్యాంగ్‌ను బోయిన్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. అధిక లాభాలు ఇస్తామని నమ్మబలికి వ్యాపారిని యాభై లక్షల రూపాయలతో ఉడాయించారంటూ బాధితుడు బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితులు ప్రయాణిస్తున్న వాహనం మహబూబ్‌నగర్ పరిధిలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అడక్కల్ పోలీసులకు సమాచారం అందించి, వారి సహకారంతో చెక్‌పోస్ట్ వద్ద వాహనాన్ని అడ్డుకున్నారు. వాహనంలో ప్రయాణిస్తున్న ప్రకాశ్, ప్రగ్నేష్‌లను అదుపులోకి తీసుకుని బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు. తరువాత వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయగా, ముందు సీటు కింద ప్రత్యేకంగా తయారు చేసిన బాక్స్‌లో భారీ మొత్తంలో దాచిన నగదు బయటపడింది. మొత్తం నాలుగు కోట్లు ఐదు లక్షల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇది హవాలా నగదై ఉండొచ్చని పోలీసులు అనువ ానం వ్యక్తం చేశారు. స్వాధీనం చేసిన నగదును ఐటీ శాఖ అధికారులకు అప్పగించడంతో పాటు, నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# బోయిని చెరువు కట్ట వద్ద రోడ్ మూసివేత ఆపివేత ప్రజల ఆందోళనపై స్పందించిన అధికారులు



**బోయిన్ పల్లి , డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయినిపల్లి 119వ డివిజన్ పరిధిలోని శుక్రవారం బోయిని చెరువు కట్ట కింద ఉన్న బస్తి కే వెళ్లే రహదారిని మూసివేసి అక్కడ రిటర్న్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నించిన నేపథ్యంలో, స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు మూసివేతతో కాలనీవాసులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. స్థానికుల ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి సంఘటన స్థలానికి చేరుకుని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అనంతరం పరిస్థితులను స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ ్లారు. తదుపరి, జోనల్ కమిషనర్, ఈఈ, ఏఈలతో మాట్లాడి రహదారి మార్గాన్ని యథాత థంగా కొనసాగించాలని కోరారు. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న అధికారులు సానుకూలంగా స్పందించి రోడ్డును అలాగే కొనసాగించేలా నిర్ణయం తీసుకున్నారు. స్థానికులు తమ సమస్యకు వెంటనే స్పందించిన నాయకులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్వోసీలు లేకుండా కోట్ల రూపాయల విలువ చేసే భూమి విక్రయం



**మహేశ్వరం రెవెన్యూ సర్వేనెంబర్ 461లో**
**ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూమి**
**ప్రభుత్వ భూమి అక్రమాలకు గురవుతున్న**
**పట్టించుకోని రెవెన్యూ అధికారులు**
**రైతులను మోసం చేసి తక్కువ ధరకే కోట**
**రూపాయల భూమిని విక్రయం చేసిన**
**మహేశ్వరం బిఆర్ఎస్ నాయకులు**
**మహేశ్వరంలో 19 ఎకరాల ల్యాండ్ ఆక్రమణ**
**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ కు**
**ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు**
**పూర్తి విచారణ జరిపించి బాధ్యులపై కఠిన**
**చర్యలు తీసుకుంటాం మహేశ్వరం ఎమ్మార్వో**

**మహేశ్వరం, డిసెంబరు 05 (ప్రజా జ్యోతి)** ఎన్వోసీలు లేకుండా కోట్ల రూపాయల విలువ చేసే భూమి విక్రయం జరుగుతుండడం పట్ల మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ కు ఫిర్యాదు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ, భూదాన్, సీలింగ్ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారి నైనా వదిలేది లేదని మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ అన్నారు. మహేశ్వరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 461లో మొత్తం 128 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో అప్పటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ హయాంలో 19 ఎకరాల భూమికి సంబంధించి ఒక ఎక్స్ సర్వీస్ మన్ తోపాటు మహేశ్వరం ఎస్సీలు, కావలోని బాయి తండాకు చెందిన కొందరు గిరిజనులకు సీలింగ్ పట్టాలు ఇచ్చారు. ఎలాంటి ఎన్వోసీలు లేకుండా కోట్ల రూపాయల విలువ చేసే ఆ భూములను మహేశ్వరం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ చంద్రయ్య తోపాటు మరికొందరు బీఆర్ఎస్ నాయకులు విక్రయించాలని చూస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కేఎల్ ఆర్ మహేశ్వరం రెవెన్యూలోని సర్వేనెంబర్ 461లో 19 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములను సర్వేచేసి వివరాలను సేకరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మహేశ్వరంలో ఎకరం భూమి బహిరంగ మార్కెట్లో రూ. 4 కోట్లు ధర పలుకుతుందని, అలాంటి విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేది లేదన్నారు. అవసరమైతే ఆక్రమణలకు గురైన ఎక్స్ సర్వీస్మెన్ల భూమిలో ఉన్న ప్రహరీని తొలగించాలని రెవెన్యూ అధికారులకు సూచామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూములను ఆక్రమించిన బీఆర్ఎస్ నాయకులపై విచారణ చేపట్టి చట్ట పరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని కేఎల్లార్ అన్నారు. రైతులకు మాయ మాటలు చెప్పి మోసం చేసి కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని తక్కువ ధరకు తీసుకొని కోట్ల రూపాయలకు భూమిని విక్రయిస్తున్నారని ఎంత జరుగుతున్న మహేశ్వరం రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయంగా ఉందన్నారు.

**మహేశ్వరం ఎమ్మార్వో అప్పల నాయుడు**

మహేశ్వరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 461లో 19 ఎకరాల భూమికి సంబంధించిన భూమి ఆక్రమణ జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని వెంటనే పూర్తి విచారణ జరిపి బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో అప్పల నాయుడు అన్నారు. ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని మహేశ్వరం ఎమ్మార్వో తెలిపారు.

# కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ముందు ఎలుకల మందు తిని ఆనంద్ అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### - సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందించిన కూకట్ పల్లి పోలీసులు



**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** మోసపోయిన ఆనంద్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తేఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భీమవరం ప్రాంతానికి చెందిన ఆనంద్ వరప్రసాద్ సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పనిచేసి, కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు సిద్ధమవుతూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో నివసిస్తున్నాడు. అతను ఢిల్లీలో ఉన్న సమయంలో తన స్నేహితుడు అయినా వీరేష్ అనే వ్యక్తికి "జాబ్ ఇప్పిస్తా" అని చెప్పి కొంత డబ్బు తీసుకున్నాడు. ఉద్యోగం ఏర్పాటుకాకపోవడంతో "డబ్బులు తిరిగి ఇస్తా" అని చెప్పాడు. ఇటీవల ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న రైలు ప్రయాణంలో ఒక వ్యక్తి తనను 'కానిస్టేబుల్' అని పరిచయం చేసుకున్నాడు. ఫోన్ నెంబర్ షేర్ చేసుకున్నారు. వీరేష్ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో వేధింపులకు గురవుతున్నానని భావించిన ఆనంద్, తనకు తెలిసిన కానిస్టేబుల్ స్నేహితుడిని సహాయం కోసం వాట్సాప్ ద్వారా సంప్రదించాడు. అతడు "సచివాలయం వద్దకు రా" అని పిలిచి, నమ్మించి అక్కడి నుంచి కారులో ఎక్కించుకుని హయత్‌నగర్ సమీపంలోని పెద్దఅంబర్పేటకు తీసుకెళ్లాడు. అక్కడ ఆనంద్‌ను కారులో ఉంచి, కూకట్ పల్లి బాలాజీనగర్‌లో నివసిస్తున్న ఆనంద్ అక్కకు కాన్స్టేబుల్ ఫోన్ చేసి, "నీ తమ్ముడు జాబ్ పేరుతో మోసాలు చేశాడు, జైలుకు పంపిస్తా" అని బెదిరించాడు. అనంతరం ఆనంద్ ఫోన్‌పే ద్వారా రూ. 87,000 తన ఖాతాకు బలవంతంగా ట్రాన్స్ఫర్ చేయించుకొని, సమీప ఎటిఎం నుండి డబ్బు డ్రా చేశాడు. తరువాత మరలా ఆనంద్ అక్కకు ఫోన్ చేసి మరో రూ. 47,000 వేలను ఇతరుల ఫోన్‌పేకు పంపించుకున్నాడు. తరువాత ఆనంద్‌ను పెద్దఅంబర్పేట వద్ద వదిలి వెళ్లిపోయాడు. అక్కడి నుంచి ఎల్బి నగర్‌కు వెళ్లి మెట్రోలో ప్రయాణించి, రాత్రి సుమారు 10 గంటలకు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ చేరుకున్నాడు. అక్కడ ఆయన దరఖాస్తు పై కేసు నమోదు చేసి సైఫాబాద్ పిఎస్ కు బదిలీ చేస్తామని తెలిపినారు. తరువాత అక్కడ బ్లింకిట్ యాప్ ద్వారా రాట్ కిల్లర్ బిస్కెట్స్ ఆర్డర్ చేసి తిని, వెంటనే డైల్ 100 కి కాల్ చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే చేరుకుని ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కూకట్ పల్లి పోలీసులు అట్టి పేరు తెలియని కాన్స్టేబుల్ పై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తుకు సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినారు.

# డాక్టర్ నిర్లక్ష్యంతో శిశువు మృతి కేసు నమోదు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ డెలివరీ కి వచ్చిన షేక్ షామిన భర్త హైమత్ అలీ, వయస్సు : 24 సం. లు. గ్రామం : చిన్న సూరారం గ్రామం, నల్గొండ మండల్ , జిల్లా తేదీ. 03. 12. బుధవారం రోజున వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ లో డెలివరీ హాస్పిటల్ అడ్మిట్ అయినారు. శుక్రవారం అనగా తేదీ 5 డిసెంబర్ ఉదయం 07. 42 గంటల సమయంలో మహిళా కి బాబు పుట్టినాడు అని వీధి నిర్వహణలో ఉన్న డాక్టర్ చెప్పినారు. అయితే బాబు పుట్టినాడు అని చెప్పిన కొద్ది సేపటికే బాబు చనిపోయినాడు అని హాస్పిటల్ సిబ్బంది చెప్పటం తో, వీధి నిర్వహణలో ఉన్న డాక్టర్ , సిబ్బంది నిర్లక్షం వలనే బాబు చనిపోయినాడు అని , బాబు బంధువులు ఆరోపించినారు. ఇట్టి విషయం పై బాబు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

- చేవెళ్ల సీఐ ఉపేందర్

- స్థానిక ఎన్నికల నేపథ్యంలో పోలీసుల రూట్ మార్చ్







**చేవెళ్ల డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చేవెళ్ల సిఐ ఉపేందర్ అన్నారు. ఈ నేపథ్యంలో చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బందితో కలిసి అల్లవాడ, ఇంద్ర రెడ్డినగర్, ఖానాపూర్ రేగడి ఘనపురం గ్రామాల్లో రూట్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలు అందరూ భయభ్రాంతులకు గురికాకుండా, స్వేచ్ఛాయిత వాతావరణంలో ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఘర్షణలను ఎవరు ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎన్నికల విధుల్లో పోలీసులకు సహకరించాలని మద్యం పంపిణీ, డబ్బు పంపిణీ ఇతర అక్రమ ప్రయోజనాలు పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు లో ముగిసిన నామినేషన్ల స్వీకరణ

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)** మూడవ విడత పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. అబ్దుల్లాపూర్మెట్ మండలంలో 14 పంచాయతీలకు,134 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో అధికారులు ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ కోసం ఐదు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఈనెల 3 నుండి 5వ తేదీ వం-కు నామినేషన్లను స్వీకరించారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. 6న స్క్రూట్నీ, 7న ఆప్పిల్, 8న డిస్పోజల్, 9న విత్ డ్రా ఉంటుందని, ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే 8న ఆర్డీవోకు అప్పీలు చేసుకోవాలని, నామినేషన్ విత్ డ్రా రోజునే పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు గుర్తులను ప్రకటించడం జరుగుతుందని అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీడీవో శ్రీ వాణి తెలిపారు. సర్పంచ్ స్థానాలకు మొదటిరోజు 14, రెండవ రోజు 30, మూడవరోజు 40 నామినేషన్లు, మొత్తం 84 నామినేషన్లు స్వీకరించడం జరిగిందన్నారు. వార్డు స్థానాలకు మొదటిరోజు 77, రెండవ రోజు 193, మూడవరోజు 179, మొత్తం మొత్తం 449 నామినేషన్లు స్వీకరించడం జరిగిందన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో మొత్తం 14 గ్రామపంచాయతీలు, 134 వార్డులు ఉన్న విషయం విధితమే.




# గంగారం గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

- గ్రామంలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా
- గంగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన
- మునావత్ దేవేందర్ నాయక్
- గ్రామ సర్పంచిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించి గెలిపించండి



**మహేశ్వరం, డిసెంబర్ 05, (ప్రజా జ్యోతి)** గంగారం గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని గంగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మునావత్ దేవేందర్ నాయక్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రం గంగారం గ్రామ సర్పంచ్ ఎన్నికల భాగంగా శుక్రవారం నాడు గంగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మునావత్ దేవేందర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ గత సర్పంచ్ గంగారం గ్రామాభివృద్ధి పట్టించుకోలేదని సమస్యలు అలాగే ఉన్నాయని ఎక్కడి గొంగడి అక్కడే వేసినట్టు సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల ముందుకు సర్పంచ్ గా వస్తున్నానని నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని దేవేందర్ నాయక్ గ్రామ ప్రజలను కోరారు. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలో గ్రామ పంచాయతీ దేవాలయాలు డ్రైనేజీ అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఆ సమస్యలను పరిష్కారం చేయడమే లక్ష్యంగా ప్రజల ముందుకు వస్తున్నానని నేను సర్పంచ్ గా గెలిస్తే గ్రామంలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారం చేస్తానని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కారం చేయడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. గ్రామాభివృద్ధి గ్రామ సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని దేవేందర్ నాయక్ కోరారు.




# సింగప్పగూడ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించండి

- సింగప్పగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఇటికేపల్లి రవి



**చేవెళ్ల డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):** గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించాలని సింగప్పగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఇటికేపల్లి రవి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని సింగప్ప గూడలో సర్పంచ్ల ప్రచారం జోరు అందుకుంది. గ్రామస్తుల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇటికపల్లి రవికి ప్రతి వాడలో ప్రజాధరణ లభిస్తుంది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గ్రామం కోసం సేవకుడిగా పని చేస్తానని పాదదర్శక పాలన సమాన అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేస్తానని గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని గడప గడపకు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన వెంట గ్రామస్తులు యువకులు ప్రచారంలో పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి

- మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి



**మొయినాబాద్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి )** ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి, అమ్డాపూర్, శ్రీరాంనగర్ గ్రామాల్లో సీఐ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికలు సాఫీగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా, ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. అభ్యర్థులందరూ సామరస్య పూర్వకంగా ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# బంద్ పిలుపునిచ్చిన బీసీ సంఘాలు

## రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ అధ్యక్షులు సాళ్వచారి



బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారికి మద్దతుగా బీసీ సంఘాలు శనివారం నాడు ఎల్బీనగర్ బంద్ కు పిలుపునిచ్చారు సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ బిజెపిలో కారణమని అన్నారు 42 శాతం రిజర్వేషన్ అన్యాయం చేసినందుకే సాయి ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నారని బీసీ సంఘాలు ఆరోపణ చేశాయి అని అన్నారు

## సతీష్ పటేల్ ఆధ్వర్యంలో మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ శుక్రవారం ఓల్డ్ బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ భవాని నగర్ ప్రాంతంలో సతీష్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గణేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలరాజు యాదవ్, మణిదీప్, పార్ధు తదితరులు పాల్గొన్నారు.

## మోండా డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**బోయిన్ పల్లి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** మోండా డివిజన్ బి జే పి పార్టీ మహిళా మోర్చా నాయకురాళ్ళు మాలతి, మాధవి తమ అనుచరులతో కలిసి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరతున్న వారందరికీ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని తో కలిసి ఎమ్మెల్యే శ్రీగణేష్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి పలువురు వస్తున్నారని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేసి కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో అగ్రస్థానంలో నిలబెట్టాలని, పాత, కొత్త నాయకులు కలసి పనిచేయాలని అన్నారు.

## అయ్యప్ప భజనలతో మారుమోగిన కృష్ణారెడ్డి కాలనీ 14వ పడి పూజ ఘనంగా అయ్యప్ప భజనల్లో పాల్గొన్న మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):** స్వామియే అయ్యప్ప అయ్యప్పో స్వామియే అంటూ భజనలతో న్యూ బోయినపల్లి కృష్ణారెడ్డి కాలనీ మారుమోగింది. శశి గురుస్వామి ఆధ్వర్యంలో 14వ పడి పూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వాములతో కలిసి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణలో టెంట్ రాజు, స్థానిక అయ్యప్ప స్వాములు సహకరించారు.

# యాదవులు ఐక్యమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి

**-7న మనీషా ప్రియా గార్డెన్ లో యాదవ జేఏసీ ఆవిర్భావ సభ**

**-గౌరవ అతిథిగా హాజరు కానున్న మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్**

**-యాదవ ముద్దుబిడ్డ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ పిలుపు**



**హైదరాబాద్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** మూడు దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాలలో అలుపెరుగని యోధుడిగా అనేక సామాజిక ఉద్యమాలకు పురుడుపోసి ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తున్న యాదవ ముద్దుబిడ్డ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ జాతిని ఐక్యం చేస్తూ యాదవ జే.ఏ.సీ ఆవిర్భావ సభను ఈనెల 7న అల్లాడి శరత్ కుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు డా.దాసరి అజయ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో దాదాపు 30 కోట్ల పైన జనాభా ఉన్న యాదవులు ఉన్న యాదవులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా, రాజకీయంగా పూర్తిగా వెనుకబడి ఉన్న యాదవులు వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలువబడుతున్నారని అన్నారు. ఇప్పటివరకు ఉన్న యాదవ సంఘాలు దేశంలో ఉన్న యాదవులను ఒక్కతాటి మీదకు తీసుకు రాలేక పోయారని అన్నారు. దీనికి ప్రధాన కారణం యాదవులు వివిధ రాజకీయ పార్టీలలో ఉండి వారి కనుసన్నాలలో బ్రతకడమే అన్నారు. యాదవుల అభివృద్ధికి ఎటువంటి నిర్దిష్టమైన ప్రణాళికలు లేకపోవడమే అన్నారు. అఖిల భారత యాదవ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు దారమోని బక్కన్న యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, గొల్ల కురుమ డోలు దెబ్బ బెల్లి చంద్రశేఖర్ యాదవ్, భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సిద్ది రమేష్ యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్, యాదవ్స్ సేవా సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ అల్లాడి శరత్ కుమార్ యాదవ్, యాదవ్స్ సేవా సంఘం ఫౌండర్ తోకల మహేష్ యాదవ్, పౌండర్ యాదవ్స్ సేవా సంఘం జుర్రు అరుణ్ యాదవ్, భారత యాదవ సమితి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సందవేణి మంజులవాణి యాదవ్, షీప్ సొసైటీ జాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంద బోయిన ప్రసాద్ యాదవ్, షీఫ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గున్న భీమయ్య యాదవ్, అఖిలభారతీయ యాదవ మహాసభ. జాతీయ కార్యదర్శి, చిట్టబోయిన నందకిషోర్ యాదవ్, మండల్ ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్, రాష్ట్ర మీడియా కన్వీనర్ మారమోని ప్రశాంత్ యాదవ్, సామాజిక తెలంగాణ మేధావుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయిని మహేష్ యాదవ్, యాదవ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కడారి కాశీం యాదవ్, యాదవ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అప్పల నరేష్ యాదవ్, మండల్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు మేకల శివశంకర్ యాదవ్, యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు గంగుల మధు యాదవ్, యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బీనవేణి మల్లేష్ యాదవ్ పాల్గొంటారని తెలిపారు.

# ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బండారు దత్తాత్రేయ

**పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా బీజేపీ నాయకులు బండారు దత్తాత్రేయకు శాలువాతో సత్కరిస్తున్న ఏముల తిరుపతి**




**బోయిన్ పల్లి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణభారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు మాధవరం కాంతారావు నివాసంలో ఘనంగా నిర్వహించారు. కాంతారావు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన దత్తాత్రేయకు ప్రత్యేక సన్మానం చేసి, ఆయన ఆశీస్సులు పొందారు. అనంతరం దత్తాత్రేయ చేతుల మీదుగా ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరించుకుని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోమినిపేట మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన. మోమిన్ పేట, సీఐ వెంకట్

**మోమిన్ పేట్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**



మోమిన పేట మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ వెంకట్. శుక్రవారం మోమిని పేట మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో గల పోలింగ్ కేంద్రమును సందర్శించి పరిశీలించగా, పోలింగ్ కేంద్రంలో ఓటర్స్ కు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కనీస సౌకర్యా లైన, త్రాగునీరు, మరుగుదొడ్లు, రాంపులు, షెడ్లు, వంటి , మౌలిక వసతుల పై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు, కేంద్రాల చుట్టుపక్కల పరిస్థితులు, ప్రవేశ నిష్క్రమణ ,క్యూలైన్లో , సెక్యూరిటీ సిబ్బంది, నియామకం వంటి, అంశాలను ఆయన పరిశీలించారు., ఎన్నికల రోజు అనవసర గందరగోళం లేకుండా ఉండేందుకు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకు నెందుకు స్థానిక సిబ్బందికి తగిన సూచనలు అందించారు. ఎన్నికల నిబంధనలను, కచ్చితంగా పాటించాల్సిందిగా ఆయన హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు ప్రయత్నించే వారి పైన కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. మండలంలో మొత్తం పోలింగ్ కేంద్రాలు ,సంసిద్ధంగా ఉన్నాయని ,మిగిలిపోయిన ఏవైనా చిన్నపాటి లోపాలను వెంటనే సరి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరవింద్ , సురేందర్, ప్రధానోపాధ్యాయులు,మల్లయ్య పంచాయతీ కార్యదర్శి , రాములు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

## - సిఐటీయు



**యాలాల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి** యాలాల్ మండలం ::: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్( సిఐటియు) రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ ను యాలాల్ మండల కేంద్రం లో కార్మికులు, నాయకులతో కలిసి విడుదల చేయడం జరిగింది. సిఐటియు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో ఈనెల 7,8,9తేదీలలో మూడు రోజుల పాటు సీఐటీయు రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని తెలిపారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి సీఐటీయు రాష్ట్ర మాజీ కార్యదర్శి బివి రాఘవులు గారు,అఖిలభారత అధ్యక్షులు కే. హేమలత గారు, కోశాధికారి ఎం. సాయిబాబా గారు హాజరుకానున్నట్లు తెలిపారుమొదటి రోజు మెదక్ జిల్లాలోని మార్కెట్ యార్డు నుండి కార్మిక ప్రదర్శన ఉంటుందని,రెండు రోజుల పాటు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్ళపై మహాసభలలో సమగ్ర చర్చలు జరుగుతాయని తెలిపారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ రాష్ట్ర మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు,వాటి అమలు కోసం చేసిన పోరాటాలు, చర్చించుకుని భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనట్లు తెలిపారు. పని హక్కు పనికి తగ్గ కనీస వేతనం, ఉపాధికి భద్రత పని ప్రదేశాలలో కనీస సౌకర్యాల కల్పన, సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామిక పోరాటాలు కార్మికుని హక్కులని కార్మికుని హక్కులపై కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ ల పేరుతో అణచివేస్తున్నదని విమర్శించారు. కార్మిక చట్టాల సవరణ ద్వారా కార్మిక వర్గంపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధ నిరంకుశ విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. దేశంలో పెట్టుబడిదారి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మహాసభలలో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటాలు చేస్తున్నదని, కార్మిక వర్గ ఉద్యమాలను సహించలేని ప్రభుత్వాలు సీఐటీయు సంఘం పై, నాయకత్వం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధాలు విధిస్తున్నాయని తెలిపారు. నిర్బంధాలు, నియంతృత్వాలతో కార్మిక వర్గ ఉద్యమాన్ని ఆపలేరని రాష్ట్ర కార్మిక వర్గ ప్రయోజనాల ధ్యేయంగా సిఐటియు నిరంతరం కార్మిక వర్గ పక్షాన ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పోరాడుతుందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో ఉన్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని 26వేల వేతనం ఇవ్వాలని %ఎఃబ% రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, %ఖవూా% జిల్లా కార్యదర్శి ఉప్పలి. మల్కయ్య,వెంకటయ్య మరియు కార్మికులు ఆరిఫ్, రాములు,ఆనందం,సరస్వతి, ఈశ్వరమ్మ,శ్యామమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

## - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):** రానున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు%-%2025లో పోలింగ్ను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సూచించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె జిల్లా కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ మూడు విడతలుగా జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. నామినేషన్ల పరిశీలనలో జాగ్రత్తలు పాటించాలని, మూడో విడతలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధన 15 ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాల జారీ, ఉపసర్పంచ్ ఎన్నికలను పరోక్షంగా నిర్వహించే విధానంపై సూచనలు ఇచ్చారు. పోస్టల్ బ్యాలెట్, ఫారమ్ 14, 20 వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ అన్నారు. జిల్లాల నుంచి అందిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, నివేదికలు, టి-పోల్ ఎంట్రీలు, రికార్డుల్లో మిస్‌మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలోని 594 గ్రామపంచాయతీలు, 5058 వార్డుల ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయని, సిబ్బందికి శిక్షణ అందించామని తెలిపారు. టి-పోల్ ఎంట్రీలు పూర్తిగా మ్యాచ్ అ-య్యాయని పేర్కొన్నారు. వెబ్‌కాస్టింగ్ కేంద్రాలు, సూక్ష్మ పరిశీలకుల నియామకం పూర్తి చేసామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ హ్యాండ్లింగ్ పంచాయతీ అధికారుల పరిధిలో ఉంటుందని, బ్యాలెట్ ప్యాకింగ్ బాధ్యతలను ఎంసీడీవోలకు అప్పగించామని తెలిపారు. అధికారుల ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. సమీక్షలో సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష, అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, అదనపు ఎస్పీ రాము నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కన్మన్ కాల్వ గ్రామంలో ప్రశాంతంగా ముగిసిన మూడో విడత నామినేషన్లు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 05** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కన్మన్ కాల్వ గ్రామంలో ఏర్పాటుచేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రంలో గ్రామపంచాయతీ మూడవ విడత ఆర్వో మల్లికార్జున్ ఆధ్వర్యంలో నామినేషన్ స్వీకరించడం జరిగింది. కన్మన్ కాల్వ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు 04 వార్డు నెంబర్ అభ్యర్థులు 21 కిష్టం పల్లి సర్పంచ్ అభ్యర్థులు 02 వార్డ్ నెంబర్ అభ్యర్థులు 04 చిన్న మెగా తాండ సర్పంచ్ అభ్యర్థులు 04 వార్డు నెంబర్ అభ్యర్థులు 08 నిర్షబ్ తండా సర్పంచ్ అభ్యర్థి 01 అభ్యర్థులు 08 చాకల్ పల్లి సర్పంచ్ అభ్యర్థులు 03 వార్డు నెంబర్ అభ్యర్థులు 12 నామినేషన్ దాఖలు చేశారని ఆర్.ఓ మల్లికార్జున్ తెలియజేశారు. అలాగే కన్మన్ కాల్వ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి గా దొడ్డికాడి శ్రీలక్ష్మి నామినేషన్ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,విజయసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో భాగంగా పాల్గొనడం జరిగింది.



# అన్నసాగర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సత్యనారాయణ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**యాలాల డిసెంబర్ 5 ప్రజా జ్యోతి** అన్నసా గ్రామ సర్పంచి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సత్యనారాయణ రెడ్డిని గ్రామస్తులు భారీ మెజార్టీతో గెలిపించాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అన్న సాగర్ లో సర్పంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అన్న సాగర్ గ్రామంలో యువకుడు, ప్రజల కోసం పాటుపడుతున్న సత్యనారాయణ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుక్కు కుమార్, శ్రీనాథ్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

# ముజాహిద్‌పూర్ సర్పంచ్ అభ్యర్థిగా అనంతయ్య నామినేషన్

## నామినేషన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి





**కుల్కచర్ల, డిసెంబర్ 05 ప్రజా జ్యోతి** ముజాహిద్‌పూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోమల అనంతయ్య శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోమల అనంతయ్య మాట్లాడుత "గత 30 ఏళ్లుగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నాను అని ఇప్పుడు కూడా నన్ను సర్పంచ్‌గా ఆశీర్వదిస్తే అదే విధంగా గ్రామ అభివృద్ధికి, గ్రామ ప్రజల అవసరాలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు. అదేవిధంగా మా వార్డ్ సభ్యులు కూడా భారీ మెజారిటీతో గెలవాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్%-%బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉంగరం గుర్తుకు ఓటు వెయ్యండి

## -వై ప్రవీణ్ గౌడ్ ని గెలిపించండి

## -గ్రామంలో ఇంటింటి ప్రచారం



**తాండూరు డిసెంబర్ 5 ప్రజా జ్యోతి :-** ఈనెల 11న జరుగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తాండూరు మండలం చెన్గెస్ పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వై ప్రవీణ్ గౌడ్ గ్రామ ప్రజలను కోరారు. శుక్రవారం రోజు గ్రామ పెద్దలతో పాటు పలువురు యువకులు మహిళలు భారీగా తరలివచ్చి ప్రవీణ్ గౌడ్ ను సర్పంచ్ గా గెలిపించడం కోసం ఎన్నికల అధికారులు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాల ని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా ప్రవీణ్ గౌడ్ విజయాన్ని ఎవరు కూడ ఆపలేరని చెప్పారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి లాభ పేక్ష లేకుండా ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో స్థానిక సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు ఉన్నారు.

# జిన్నూర్తి సర్పంచ్ గా శరణ్ ను గెలిపించాలి

**-ఈనెల 11న పుట్ బాల్ గుర్తుకు ఓటు వెయ్యండి**

**-బిఆర్ఎస్ నాయకుడు రామలింగా రెడ్డి**



**తాండూరు డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:–** తాండూర్ మండలం జిన్నూర్తి గ్రామ సర్పంచ్ గా యువకుడు మడపతి శరణ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ళ రామలింగా రెడ్డి స్థానిక ప్రజలను కోరారు. శుక్రవారం రోజు గ్రామంలో పలువురు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిన్నూర్తి గ్రామ సర్పంచ్ గా స్థానిక యువకుడు మడపతి శరణ్ చదువుకున్న యువకుడిగా మీ ముందుకు వచ్చాడని చెప్పారు. సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికల అధికారులు కేటా యించిన పుట్ బాల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాడని గుర్తు చేశారు. అంతేకాకుండా గ్రామంలోని అన్ని వర్గాలకు సమాన అన్యాయం చేయడంతో పాటు విద్యా వ్యవస్థను కూడా మెరుగు పరచడంలో కీలకపాత్ర పోషిస్తాడని చెప్పారు. ఈనెల 11న జరిగే సర్పంచి ఎన్నికలలో గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు,మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కోటబాస్పల్లి సర్పంచ్ పదవి బిఆర్ఎస్ దే

**-సర్పంచ్ గా స్వరూప రెడ్డి విజయం ఖాయం**

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి**



**తాండూరు డిసెంబర్ 5ప్రజా జ్యోతి :–** తాండూరు మండలం కోటబాస్పల్లి సర్పంచ్ పదవి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎస్ స్వరూప వెంకట్ రాం రెడ్డి విజయం సాధించడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాశామని అదే మా విజయానికి నాంది పలుకుతుందని చెప్పారు. గ్రామ సర్పంచ్ గా స్వరూప రెడ్డి గెలుపొందడం ఖాయమని చెప్పారు. అధికార పార్టీ అండతో ఎన్ని ఎత్తుగడలు వేసినా కూడా సర్పంచ్ పదవి పై ఆశలు పెట్టుకోవదని గుర్తు చేశారు. గ్రామ ప్రజలందరూ కూడా మా వెంట ఉన్నారని ఈనెల 11న జరిగే ఎన్నికలలో ఘన విజయం సాధించడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, గుర్రంపల్లి మొగులప్ప, స్థానిక యువకులు మహిళలు పాల్గొన్నారు.

# వైభోవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ.

**-అయ్యప్ప స్వామి నామస్మరణలతో మారుమ్రోగిన తాండూరు**

**-ప్రత్యేక పూజలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**



**తాండూరు డిసెంబర్ 5 ప్రజా జ్యోతి :–** తాండూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం అంగరంగ వైభోవంగా జరిగింది. తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి తాండూరు పట్టణంలోని ఆయన నివాసంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం వేద పండితులు అత్యంత శాస్త్రోక్తంగా నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామి పడిపూజకు నియోజకవర్గంలోని వందలాది అయ్యప్ప స్వామి భక్తులు తరలి వచ్చారు. ఇట్టి పూజా కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలతో అక్కడి ప్రాంతం అంతా ఓ కనులపండుగగా మారింది. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఇష్టా దైవంగా కొలిచే శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గంలోని ప్రజలందరిపై ఉండాలని కోరారు. ప్రతి ఇంట కూడ శాంతి,సౌభాగ్యాలు వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థులదే విజయం

**-మనోహర్ రెడ్డి నాయకత్వాన్ని పల్లె ప్రజలు స్వాగతించారు**

**-మండలంలో ఇప్పటికే ఐదు గ్రామ పంచాయతీల ఏకగ్రీవం**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప.**

**-డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్**

**-కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అభిలాష్ రెడ్డి**



**తాండూరు డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:–** తాండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే అత్యధికముగా విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుయ్యని అభిలాష్ రెడ్డి లు దీమ వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు మండలంలోని గౌతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జెన్నె సృజన తరపున జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప, సాయి రెడ్డి, రాజు రెడ్డి, మహేందర్ రెడ్డి,మల్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని చెప్పారు. గౌతాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచు పదవికి జెన్నె సృజనను ఏకగ్రీవం చేయాలని గ్రామంలోని అన్ని వర్గాలు ఏక అభిప్రాయంతో ఉన్నప్పటికీ కొందరు స్వార్థపూరితమైన రాజకీయాల కోసం మరో వ్యక్తిని బరిలో నిలిపి ఎన్నికలు జరిగేలా చేశారని విమర్శించారు. ఎన్ని ఎత్తుగడలు వేసినా గ్రామ ప్రజలందరూ బలపరిచిన అభ్యర్థి జెన్నె సృజన విజయం ఎవరు ఆపలేరని చెప్పారు. అదేవిదంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గత రెండు సంవత్సరాలకు పైగా తాండూరు నియోజకవర్గంలో పాటు తాండూరు మండలాన్ని అత్యధిక నిధులతో అభివృద్ధి చేయడాన్ని పల్లె ప్రజలు గమనిస్తూనే ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందించడమే కాంగ్రెస్ పార్టీ విజయానికి నాంది అని అన్నారు.తాండూర్ మండలంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వాన్ని స్వాగతించిన పల్లె ప్రజలు ఇప్పటికే మండలంలో ఐదు గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం చేశారని చెప్పారు. అదేవిధంగా జిల్లాలోని అత్యంత పెద్దదైన కరణ్ కోట్ గ్రామ పంచాయితీని ఏకగ్రీవంగా చేసేందుకు మనోహర్ రెడ్డి కృషి ఎంతో ఉంది అన్నారు. అది స్థాయిలో ఆ గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై భరోసా ఉండటం కూడ ఏకగ్రీవానికి సహకరించిన వారుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలుకు మహిళలు, స్థానిక యువకులు కార్యకర్తలు ఉన్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఉద్యాన శాఖ సంచాలకురాలు యాస్మీన్ బాషా క్షేత్ర పర్యటన



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 5,( ప్రజాజ్యోతి):**
ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు యాస్మీన్ బాషా శుక్రవారం వికారాబాద్ జిల్లాలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ మండలంలోని ఆలంపల్లి, నారాయణపూర్ తోపాటు పూలమద్ది గ్రామాలను సందర్శించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**ఆలంపల్లి గ్రామం సందర్శన:**
మండలంలోని ఆలంపల్లిలో 12.5 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతు మేకల చంద్రశేఖర్ రెడ్డి పొలాన్ని ఆమె పరిశీలించారు. ఆయిల్ పామ్ పంట సస్యరక్షణ, నిర్వహణ అంశాలపై ఆమె రైతుకు సూచనలు, సాంకేతిక సలహాలు అందించారు.

**నారాయణపూర్ గ్రామం పర్యటన:**
నారాయణపూర్ గ్రామంలో పసుపు, క్యారెట్, అలాగే పందిరి పద్ధతిలో సాగు చేస్తున్న రైతు మోహన్ రెడ్డి పంటల స్థితిని పరిశీలించారు. పంటల సాగు విధానాలు, లభ్యమయ్యే మద్దతు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమె అవగాహన పొందారు.
అంతేకాక, గ్రామంలోని ప్రైవేట్ కూరగాయ నర్సరీను సందర్శించి, రైతులకు నాణ్యమైన కూరగాయ నారును సరఫరా చేయాలని నిర్వాహకులకు సూచించారు.

**పూలమద్ది గ్రామం పరిశీలన:**
పూలమద్ది గ్రామంలో బండ్ ఆలి విధానంలో సాగు చేస్తున్న బంతి పూలతోట, అలాగే డ్రాగన్ ఫ్రూట్ తో పాటు చామగడ్డ పంటలను సాగు చేస్తున్న నరసింహ రెడ్డి పంట పొలాలను ఆమె పరిశీలించారు. పంట రక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సుస్థిర వ్యవసాయ విధానాలపై సూచనలు అందించారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని సంచాలకురాలు యాస్మీన్ బాషా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాది ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎంఏ. సత్తార్, ఉద్యోగి యమునా, హెచ్ ఇ ఓ ఆంజనేయులు, అలాగే ఎకోపామ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.





**కొడంగల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి న్యూస్ :** శుక్రవారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు గ్రామ పంచాయతీ ఎన్నికల విధి విధానాలపై చేపట్టాల్సిన అంశాలపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా ఇలాంటి అనుమానాలకు తావునీయకుండా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు అతి నమ్మకతో కాకుండా మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు ఎన్నికల విధులను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి గుర్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను ముందుగానే సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో బ్యాలెట్ పేపర్ ఇచ్చే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఓటర్ స్లిప్పును పరిశీలించి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అధికారుల సూచించారు. పోలింగ్ సమయానికి %ట% సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా సంబంధిత అధికారులకు దరఖాస్తుల సమర్పించాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో ఉషశ్రీ, లు ఉన్నారు.